వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో లడ్డూల రథం


8వేల కేజీల లడ్డూలతో తయారు చేసిన రథంపై కొలువైన వాసవీమాత..

గుంటూరు ఏటుకూరు రోడ్డు.. శ్రీకన్య కాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవంలోని లడ్డూల రథానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చింది. 8వేల కేజీల లడ్డూలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఈ రథంపై విజయదశమి రోజు అమ్మవారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తజనం పెద్దఎత్తున తరలివచ్చారు. శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు


భారీగా తరలివచ్చిన భక్తజనం

ఈ రికార్డు అందజేశారని ఉత్సవ కమిటీ ఛైర్మన్ కోట శేషగిరి తెలిపారు.

- ఈనాడు అమరావతి, - న్యూస్‌టుడే పట్నంబజార్(గుంటూరు)


ధనలక్ష్మీ నమోస్తుతే



తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సుమారు రూ.60 లక్షల నగదుతో అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించారు. - న్యూస్‌టుడే, తాడికొండ

రాజధానిలో దసరా ఉత్సవాల సందడి

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహించారు. పండగ సందర్భంగా బుధ, గురువారాల్లో అమ్మవారి పూజలు, ఊరేగింపులతో సందడి నెలకొంది. అనంతవరంలో మహిళలు బతుకమ్మలతో గ్రామోత్స వంలో పాల్గొన్నారు. ఆటపాటలతో దుర్గమ్మకు పూజలు చేశారు. తితిదే వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అమ్మవారిని విజయలక్ష్మిగా అలంక రించి ఊరేగించారు. తెలంగాణ యువతులు కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. పలు ఆలయాల్లో అర్చకులు శమీ పూజలు నిర్వహిం చారు. భారీగా అన్నప్రసాద విత రణ చేశారు. పెదపరిమిలో తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు.


తెలుగు యువతతో రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ


అనంతవరంలో బతకమ్మకు పూజలు చేస్తున్న మహిళలు

పారిశుద్ధ్యం మెరుగు.. అందుకో సేంద్రియ ఎరువు

దీనిపేరు భూయంత్ర-కంపోస్ట్ హట్. కూరగా యల వ్యర్థాలను ఎరువుగా మార్చేందుకు ఉప యోగిస్తారు. సేకరించిన కుళ్లిన కూరగాయలు, వంటగది వ్యర్థాలు, పూలు, అరటి ఆకులు, కొబ్బరి పీచు, పూలదండల వ్యర్థాలను ముక్కలుగా చేసి 100 కిలోల వ్యర్థాలు, కిలో బయో ఇనోక్యులమ్ పౌడర్‌ని కలపాలి. దీంట్లో 40 కిలోల రంపపు పొట్టును 15 రోజుల పాటు వేస్తారు. ఇలా 30 రోజులు వ్యర్థాలను వేసి నెల పాటు మూసివే స్తారు. ఈ పద్ధతిలో నెలకు టన్ను ఎరువు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టబ్ ద్వారా 200 లీటర్ల సేంద్రియ ద్రావణం సేకరిస్తారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరే షన్ నిధులతో మంగళ గిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ వీటిని వాడుక లోకి తీసుకొచ్చింది. ఈ కంపోస్ట్ హట్ పరికరం ద్వారా నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుపడనుంది. మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో ఆత్మకూరులోని అక్షయ పాత్ర, మంగళగిరి మార్కెట్ యార్డు, శ్రీలక్ష్మీనర సింహస్వామి అన్నదాన కేంద్రం వద్ద వీటిని ఏర్పాటుచేశారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరు కుపోకుండా తడి చెత్తను నిర్మూలించేందుకు ఉప యోగపడనుంది. ఈ ఎరువును కిలో రూ.10 చొప్పున రైతులకు విక్ర యిస్తున్నారు. వ్యవసాయానికి, మొక్కలకు, పండ్ల తోటలకు, కూరగా యల పెంపకానికి ఎరువును ఉప యోగించవచ్చు. ఈ పరికరాలకు ఉన్న గొట్టాల వల్ల గాలి లోపలికి, బయటకు పోవడం వల్ల కుళ్లిపోయే టప్పుడు జనసంచార ప్రాంతాల్లో దుర్వాసన రాదు. సేంద్రియ వ్యవసాయం మరింతగా మెరు గుపడేందుకు ఈ యంత్రం ఉపయోగపడనుంది. ఈ తరహా సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని కర్నూలు, మంగళగిరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేస్తున్నారు. ఇది విజయవం తమైతే ఇతర జిల్లాల్లోనూ అనుసరించడానికి చూస్తున్నారు. **- ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, మంగళగిరి గ్రామీణం**


యంత్రం లోపల అరలు, వేసిన వ్యర్థాలు


భూయంత్ర కంపోస్టు హట్ పరికరం ఇదే

ఎన్నికల నియమావళి ఉల్లంఘన.. ఇద్దరిపై వేటు

నగరపాలకసంస్థ: ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ఇద్దరు ఆప్కాస్ (ఆంధ్రప్రదేశ్ పొరుగు సేవల సంస్థ) ఉద్యోగులను తొల గిస్తూ ఆప్కాస్ ఎండీ.. జిల్లా పాల నాధికారికి లేఖలు రాసినట్లు కమి షనర్, అదనపు ఎన్నికల అధికారి మయూర్ అశోక్ వెల్లడించారు. జీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆప్కాస్ విధుల్లో ఉన్న అన్‌స్కిల్డ్ వర్కర్ ఈదులమూడి సరోజినిదేవి తన ఉద్యోగానికి రాజీనామా చేయ కుండానే స్థానిక ఎన్నికల్లో 67వ డివిజన్ (శారదాకాలనీ) నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఉద్యోగంలో కొన సాగుతూ నామినేషన్ వేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధం కావడంతో, ఆమెను ఆప్కాస్ ఉద్యోగుల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకు న్నారు. తక్కెళ్లపాడు హెడ్‌వాటర్ వర్క్స్‌లో ఆప్కాస్ విధానంతో ఎల క్ట్రీషియన్‌గా చేస్తున్న షేక్ అంజా తుల్లా ఓ రాజకీయ పార్టీ అభ్యర్థికి సంఘీభావం తెలపడం, వారి వెంట బహిరంగ ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్నారని ప్రాథమిక విచారణలో వెల్లడైనందున అత డిని ఉద్యోగం నుంచి తొలగిం చారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ఒప్పంద/ పొరుగు సేవల ఉద్యోగులు ఎన్నికల ప్రచారాల్లో గానీ, రాజకీయ కార్యక్రమాల్లోగానీ పాల్గొనకూడదని స్పష్టం చేశారు.

కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: 'అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిం చారు. దీంతో నాపై బాధ్యత పెరిగింది. ఇదే స్ఫూర్తిని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసా గిస్తూ.. కూటమి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలి పించాలి'.. అని మంత్రి నారా లోకేశ్ కోరారు. వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేరస్వామి, ఆయన సతీమణి లక్ష్మీనారాయణి, కుమారుడు రాజీవ్, కోడలు రాజ్యలక్ష్మి, చిన్న కుమారుడు రవి కాంత్, బిట్రా శేషాంజనేయులు, బిట్రా శ్రీనివాసరావు, వైకాపా నాయకులు, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు తోలేటి రవీంద్ర, ఆయన కుటుంబ సభ్యులు, దుగ్గిరాల మండల వైకాపా నాయకులు షేక్ అబ్దుల్‌సలాం, మరో 20 కుటుంబాల వారు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ సమక్షంలో తెదేపాలో మంగళవారం చేరారు. వారికి పసుపు కుండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంగళ గిరి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు అయ్యేం దుకు తెదేపాలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయరావు, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకుడు మమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ, దుగ్గిరాల మండల పార్టీ అధ్య క్షులు పడవల మహేష్, కేసంనేని శ్రీఅనిత తదిత రులు పాల్గొన్నారు.


మంత్రి లోకేశ్ సమక్షంలో తెదేపాలో చేరిన వైకాపా నాయకులు

నామినేషన్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

నెహ్రూనగర్ (గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి 72వ వార్డు నుంచి తెదేపా అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరి మధ్య నెలకొన్న వర్గపోరు బుధవారం ఉద్రిక్తతకు దారితీసింది. ఆనంద్ ఆ పార్టీ తరపున బీఫారం రిటర్నింగ్ అధికారులకు మధ్యాహ్నం అందించారు. మరో అభ్యర్థి విజయ కిరణ్ గడువు ముగిశాక గోడ దూకి వెళ్లి బీఫారం అందించారని ఆరోపిస్తూ ఆనంద్ వర్గీయులు ఆందోళన చేపట్టారు. ఇరువర్గాలకు చెందిన వారు నెహ్రూనగర్ వాటర్‌ట్యాంకుల్లోని రిట ర్నింగ్ అధికారి కార్యాలయం గది ఎదురు వాద నలకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. దీంతో రిటర్నింగ్ అధికారి లక్ష్మీప్రసాద్, సిబ్బంది కార్యాలయానికి తలుపులు మూసివేసి బయటకు వచ్చేశారు. కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, ఎస్సై హనుమంతురావు తమ సిబ్బం దితో అక్కడ ఉన్నవారిని బయటకు పంపిం చారు. అయినా ఆనంద్ వర్గీయులు రాత్రి వరకు గేటు బయట వేచి ఉన్నారు.


గేటు ముందు ఆందోళన చేస్తున్న ఆనంద్ వర్గీయులు

తాను మధ్యాహ్నం 2:30 గంటలకే బీఫారం ఇచ్చా నని, పార్టీ నాయకుల నుంచి లేఖ తీసుకురావాలని అధికారులు సూచించగా అది తీసుకొని 2:58 గంటకు లోపలికి వెళుతుంటే గేటు వద్ద పోలీసులు ఆపారని విజయకిరణ్ చెబుతున్నారు. లోపల ఉన్న తన సోద రుడు కిశోర్‌కి పత్రాలు ఇచ్చానని పేర్కొన్నారు. దీనిపై రిటర్నింగ్ అధికారి లక్ష్మీప్రసాద్ వివరణ ఇచ్చారు. 'గడువు ముగిశాక విజయకిరణ్ మా గది లోకి ఏవో పత్రాలు విసిరేశాడు. నిబంధనల ప్రకారం మేం స్వీకరించలేదు. 3 గంటల ముందే విజయకి రణ్ ఒకసారి మా కార్యాలయానికి వచ్చి నామినేషన్ విత్‌డ్రా చేసుకొని వెళ్లారు' అని తెలిపారు.

జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే : నవంబరు 14 నుంచి 16 వరకు తెలంగాణ రాష్ట్రంలోని సదాశివపేటలోని జరిగే 20వ జాతీయ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియ న్‌షిప్ పోటీలకు ఎంపికైన గుంటూరు జిల్లా జట్టు క్రీడాకా రుల వివరాలను జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జీవీ ఎస్ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నవంబరు 13న ఉదయం ఏడు గంటలకు సదాశివపేటలోని వోక్సెన్ యూనివర్సిటీలో గుంటూరు టీమ్ మేనేజర్ వి.సిహెచ్. రాజుకు రిపోర్ట్ చేయాలని సూచించారు. అండర్ -14 బాలుర విభాగంలో ఎస్.వి.పృథ్వి, టీవీ తిరుమూర్తులు, బాలికల విభాగంలో ఎస్‌కే రయీసా, కృత్తిలాయా, అండర్-16 బాలికల విభాగంలో పి.హేమశ్రీ, కె.హన్విత, జి.దీపిక, శ్రీలక్ష్మీపావని, బి.కీర్తి, జి.దీక్షశ్రీ, బాలుర విభాగంలో పి. సిద్ధిక్, ఎస్‌కే ముంజమల్, వై.భార్గవ్ ఎంపికయ్యారు. టీం కోచ్ కె.రవి, మేనేజర్ సిహెచ్.వి.రాజు పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: పండగ రద్దీ నేపథ్యంలో ప్రయాణి కుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయ వాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

★ రైలు నంబరు 07437/07438 గుంటూరు, కోల్‌కతా ప్రత్యేక రైలు ఈ నెల 25, 26 నవంబరు 1, 2 తేదీల్లో నడవ నుంది. మరో రైలు 08517/08518 విశాఖ పట్నం, సికింద్రాబాద్ ఈ నెల 22, 23, 25, 26 తేదీల్లో రాకపోకలు సాగిస్తుంది.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)



వచ్చిన బస్తాలు:	12,550
అమ్మకాలు:	11,995
నిల్వలు:	3,406

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	17,000-28,500
నంబర్ 5	17,000-25,000
341	17,500-25,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	16,500-22,000
బాడిగ	16,500-27,000
దేవనూరు డీలక్స్	16,000-25,300
ఆర్మూర్	16,000-22,500

ఏసీ కామన్ వెరైటీ

334	18,000-29,000
నంబర్ 5	18,000-25,500
341	18,000-25,000

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	17,500-22,300
బాడిగ	18,500-27,300
దేవనూరు డీలక్స్	18,000-25,000
తాలు	8,500-15,500

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

పొగాకు రైతులకు అండగా నిలిచిన పరిశ్రమ

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ప్రపంచ మార్కెట్‌లో పొగాకు డిమాండ్ తగ్గి ఎగుమతులు మందగించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఎఫ్ సీవీ పొగాకు రైతులకు భారతీయ పొగాకు పరిశ్రమ అండగా నిలిచిం దని ఇండియన్ టుబాకో అసోసియే షన్ (ఐటీఏ) కార్యదర్శి వై.ఎ.చౌదరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ పొగాకు కొనుగోళ్లు కొనసాగిస్తూ కిలోకు సగటున రూ.217 ధర కల్పించినట్లు వెల్ల డించారు. ప్రపంచ మార్కెట్‌లో పొగాకు నిల్వలు పెరగడం, రవాణా సమ స్యలు, ఇతర దేశాల నుంచి పోటీ పెరగడం వంటి కారణాలతో ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయినప్పటికీ భారతీయ పొగాకు కంపె నీలు, ఎగుమతిదారులు కొనుగోళ్లు కొనసాగించారన్నారు. అధికారిక పంట పరిమాణంలో ఇప్పటికే 132 మిలియన్ కిలోలకు పైగా విక్రయాలు పూర్త వడం సమష్టి కృషికి నిదర్శనమన్నారు. రైతులు, పరిశ్రమ, పొగాకు బోర్డు, ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పనిచేస్తే ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పొగాకు ఎగుమతులను పెంచడంతోపాటు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఐటీఏ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

91.9FM Vijayawada

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

వైద్య కళాశాలకు భౌతికకాయం అప్పగింత

నిజాంపేట, న్యూస్‌టుడే: విశ్రాంత ఉపాధ్యాయుడి భౌతికకాయాన్ని ఆయన కుటుంబీకులు విద్యార్థుల ప్రయోగం నిమిత్తం వైద్య కళాశాలకు అప్పగించారు. ఏపీ లోని గుంటూరుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మైనేని సత్యనారాయణ (96) ప్రస్తుతం కేపీహెచ్‌బీకాలనీ ఆరో ఫేజ్‌లో కుమారుడి వద్ద నివాసం ఉంటున్నారు. ఆయన బుధవారం మరణించారు. సత్యనారాయణ చివరి కోరిక మేరకు కుటుంబీకులు భౌతికకాయాన్ని బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య కళాశాలకు అప్ప గించాలని నిర్ణయించారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా.పువ్వాడ నయన్‌రా జ్‌ను కలిసి భౌతికకాయాన్ని అప్పగించారు.


సత్యనారాయణ

పోషకాహారం తీసుకోవడం శ్రేయస్కరం

పొన్నూరు, న్యూస్‌టుడే: నేటి సమాజంలో ఆరోగ్యంగా జీవనం కొనసాగించాలంటే పోషకా లతో కూడిన ఆహారం తీసుకోవడం శ్రేయస్కర మని సంగం డెయిరీ ఛైర్మన్, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం చేబ్రోలు మండల పరిధిలోని సంగం డెయిరీలో చిరుధాన్యాల ఇడ్లీ, జొన్న ఇడ్లీ 250 గ్రామాల ప్యాకెట్లను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ దసరా పండగ సందర్భంగా చిరుధాన్యాలు, జొన్న లతో తయారు చేసిన ఇడ్లీని అందుబాటులోకి తెచ్చామని ప్రకటించారు. ఈ ఉత్పత్తులు వినియోగించడం వల్ల మహి ళలకు సమయం ఆదాతోపాటు తక్కువ ఖర్చుతో కుటుంబ సభ్యులు నాణ్యమైన అల్పాహారం తీసుకోవచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు. వినియోగదారుల అభిరుచుల మేరకు ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువస్తున్నా మని, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడటం లేదని వివరించారు. కార్యక్రమంలో ఎండీ గోపాల్‌కృష్ణన్, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


నూతన ఉత్పత్తులను విడుదల చేసిన సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, రిటైల్ ధర - 177, చికెన్ విత్‌స్కిన్ - 274, చికెన్ స్కిన్‌లెస్ - 310.


కృష్ణా జిల్లాలో వెన్‌కాబ్: బ్రాయి లర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 310.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 160, 169, 180 చికెన్ విత్ స్కిన్ - 310 చికెన్ స్కిన్‌లెస్ - 320.

పొన్నూరు: విదేశాల్లో విద్య అభ్యసించేందుకు అనుమతి రావ డంతో దేవుడిని దర్శించుకునేం

కల ఫలించినా.. కానరాని లోకాలకు..

దుకు వెళ్తున్న యువకుడిని మృత్యువు కాటే సింది. ఈ సంఘటన పొన్నూరు మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామ శివారులో చోటు చేసుకుంది. గ్రామీణ పోలీసుల కథనం ప్రకారం మామిళ్లపల్లి గ్రామానికి చెందిన చెట్టుపల్లి వెంకట కృష్ణమూర్తి, విజయకుమారి దంపతులకు లోకేంద్ర సాయి, శ్రీనివాసరావు అనే కుమారులు ఉన్నారు. పాలిటెక్నిక్ చది విన శ్రీనివాసరావు కొంతకాలంపాటు సింగ పూర్‌లో ఉద్యోగం చేశాడు. ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆకాంక్షతో ఎనిమిది నెలల క్రితం సింగపూర్ నుంచి ఇంటికి వచ్చే శాడు. లండన్‌కు వెళ్లాలనే ప్రయత్నం ఫలించి ఇటీవల వీసా వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం పొన్నూరు శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో పూజ చేయించుకోవడా నికి ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. పచ్చల తాడిపర్రు గ్రామ శివారులో శ్రీనివాసరావు నడుపుతున్న వాహ నాన్ని ఎదురుగా వచ్చిన ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి పొన్నూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అతడి పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించమని వైద్యులు సూచించారు. కుటుంబ సభ్యులు వెంటనే గుంటూరు తరలిస్తుండగా అతడు మృతి చెందాడు. తండ్రి వెంకటకృష్ణ మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు.



శ్రీనివాసరావు (పాత చిత్రం)

కొండ పైనుంచి పడి కార్మికుడి దుర్మరణం

తుళ్లూరు, న్యూస్‌టుడే: కొండ పైనుంచి జారి పడి కార్మికుడు మృతి చెందిన ఘటన మంగళవారం రాజధాని గ్రామం అనంతవరంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన దిలీప్ కుమార్(28) 40 రోజుల నుంచి బీఎస్ఆర్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ నెల 19న రాత్రి 11.30 గంటల సమయంలో కొండపై విధులు నిర్వహిస్తూ బాత్‌రూమ్‌కు అని చెప్పి వెళ్లాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో తోటి కార్మికులు పరిసర ప్రాంతాల్లో వెతకగా సమీపంలోని సుమారు 20 అడుగుల లోతు గుంతలో మట్టిలో కూరుకుపోయి కనిపించాడు. కొన ఊపిరితో ఉన్న అతడిని సంస్థ వాహ నంలో కార్మికులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున దిలీప్ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బీఎస్ఆర్ కంపెనీ హెచ్ఆర్ విభాగం అధికారి నాగరాజు తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై తుళ్లూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీటీసీ మాజీ సభ్యురాలి భర్త వీరయ్యపై పీడీ యాక్ట్

తాడేపల్లి, న్యూస్‌టుడే: దుగ్గిరాల జడ్పీటీసీ మాజీ సభ్యురాలి భర్త, వైకాపా నాయకుడు దాసరి వీరయ్యను తాడేపల్లి పరిధి కుంచనపల్లి నివాసం వద్ద పీడీ యాక్ట్ కింద మంగళవారం అరెస్టు చేశారు. తొలుత తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు, అక్కడి నుంచి రాజ మహేంద్రవరంలోని కారాగారానికి తర లించారు. దుగ్గిరాల మండలం చుక్కప ల్లివారిపాలేనికి చెందిన వీరయ్య తల్లి సర్పంచిగా రెండుసార్లు, ఎంపీటీసీ సభ్యురాలిగా ఒకసారి గెలిచారు. ఆయన భార్య మేకతోటి అరుణ జడ్పీటీసీ మాజీ సభ్యురాలు. పాతగుంటూరు, దుగ్గి రాల మండలం తుమ్మపూడిలో జరిగిన హత్య కేసులతో పాటు 2022, ఏప్రిల్ 28న తుమ్మపూ డిలో ఓ మహిళ హత్యకు గురైనప్పుడు పరామర్శకు వచ్చిన నారా లోకేశ్‌పై వైకాపా శ్రేణులు రాళ్ల దాడి కేసులోనూ వీరయ్య నిందితుడు. ఇవే కాకుండా కబ్జాలు, సెటిల్‌మెంట్లపై పలు ఫిర్యా దులున్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరయ్య తల్లి, భార్య పోటీకి సన్నద్ధమవుతు న్నారు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు వీరయ్యను అరెస్టు చేసినట్లు పోలీ సులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న వైకాపా నాయకులు స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళన చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రముక్క వేణుగోపాలసోమిరెడ్డి మాట్లా డుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో కేసులు పెట్టి నాయకులను వేధిస్తున్నారన్నారు. కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటామని, విషయాన్ని పార్టీ అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తామని వైకాపా తరపు న్యాయవాది ఆర్కే దేవరకొండ తెలిపారు. ఎన్నికల్లో పోటీలో లేకుండా చేసేందుకు అరెస్టులు చేస్తున్నారని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు అరుణ అన్నారు.


అరెస్టు చేసే సమయంలో నినాదాలు చేస్తున్న వీరయ్య

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెథసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. శేఖర్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 99899 33474

ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A

[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ బోడెపూడి వెంకట రమణ, తండ్రి : బి. కైలాసరావు, డోర్ నెం.7-16-272/1-17, 7/5, శ్రీనగర్, గుంటూరు - 522002. వారు డిమాండ్ నోటీసు తేది.09-05-2025 ప్రకారం తేది.09-05-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.39,53,668/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల యాభై మూడు వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.10.05.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.26-11-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూలు-ఏ: గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, కొప్పురావూరు గ్రామ పంచాయితీ ఏరియా, కొప్పురావూరు గ్రామ డి.నెం.26 లోని ఎ.3.18 సెంట్లు, డి.నెం.27 లోని ఎ.2.55 సెంట్లు, డి.నెం.28/1 లోని ఎ.0.66.1/2 సెంట్లు, డి.నెం.30/1 లోని ఎ.4.90 సెంట్లు, మొత్తం నాలుగు నెంబర్లు ఒకే భాగము గల భూమి విస్తీర్ణం ఎ.11-29.1/2 సెంట్లు గా కలదు మరియు డి.నెం.26 లోని ఎ.1.06 సెంట్లు, వెరశి మొత్తం ఎ.12-35.1/2 సెంట్లు విస్తీర్ణం V.G.T.M. UDA File No.E2/120/2014, L.P. No.19/2014/GNT ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.65 లోని 220 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.66 లోని 220 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.67 లోని 220 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.68 లోని 220 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.69 లోని 220 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.70 లోని 210.83 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.71 లోని 253.33 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.72 లోని 240 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.73 లోని 240 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం. 74 లోని 240 చ॥గ॥లు విస్తీర్ణం, ప్లాట్ నెం.75 లోని 240 చ॥గ॥లు విస్తీర్ణం మరియు ప్లాట్ నెం.76 లోని 240 చ॥గ॥లు విస్తీర్ణం, వెరశి మొత్తం 2764.16 చ॥గ॥లు విస్తీర్ణంలో నిర్మించబడుచున్న "క్యాపిటల్ స్క్వేర్" "బి-బ్లాక్" యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 218'-0", దక్షిణం : శ్యామల కిషోర్ రెడ్డి గారికి చెందిన స్థలం - 115'-0", పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 214'-6", ఉత్తరం : ప్లాట్ నెం.లు 64, 77లకు చెందిన స్థలం - 115'-0".

ఈ హద్దులలోని విస్తీర్ణం 2764.16 చ॥గ॥లు లేదా 2311.11 చ॥మీ॥ల స్థలం మరియు అన్నీ ఈజిమెంట్స్ మరియు సదుపాయాలు మొ॥ వాటితో కలదు., దీనిలో

షెడ్యూలు-బి: పైన తెలిపిన 2764.16 చ॥గ॥లు లేదా 2311.11 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 46 చ॥గ॥లు లేదా 38.46 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "క్యాపిటల్ స్క్వేర్" "బి-బ్లాక్" లోని నాల్గవ అంతస్తు నందు మొత్తం 1250 చ॥అ॥లు (ప్లింత్ & కామన్ ఏరియాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) ఏరియాతో గల సెమి-ఫినిష్డ్ రెండు బెడ్ రూమ్‌ల ఫ్లాట్ నెం.511 ఆస్తి పైన తెలిపిన వాటా స్థలంతో కలదు. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

ఈ హద్దులలోని సెమి-ఫినిష్డ్ ఫ్లాట్ నెం.511, నాల్గవ అంతస్తు నందు కలదు అనగా పైన తెలిపిన స్టిల్ట్, క్రింది, మొదటి, రెండు మరియు మూడు అంతస్తులతో కూడిన సదరు "క్యాపిటల్ స్క్వేర్" "బి-బ్లాక్" అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ నందు అన్నీ కామన్ మరియు జాయింట్ హక్కులతో, ఈజిమెంట్ హక్కులతో, సదుపాయాలు మొ॥ వాటితో కలదు. స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు ఎలక్ట్రిసిటీ కంజూమర్ కనెక్షన్ నెం.1134308001795 మరియు డిపాజిట్, ఎలక్ట్రిసిటీ ఫిట్టింగ్స్ మొ॥ వాటితో కలదు.

ఈ ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2779/2023, తేది.09.06.2023, పెదకాకాని జాయింట్ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ బోడెపూడి వెంకట రమణ, తండ్రి : బి. కైలాసరావు గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.27,51,000/- ధరావత్తు : రూ.2,75,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 26-11-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:22-10-2026 నుండి 25-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటటరీ/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 15-10-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

REAL ESTATE

LEASE/ RENT

GENERAL

గుంటూరు సాంబశివపేట 2వ లైనులో (1300 SFT) గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ క్లినిక్‌లకు, ఆఫీసులకు, కోచింగ్ సెంటర్‌లకు అనుకూలం సంప్ర: 9963865994.

TO LET

ఉప్పలపాడు గ్రామంలో కిమ్స్‌చక్ర, లలితా హాస్పటల్స్ దగ్గరలో ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్ 3BHK, గ్రౌండ్‌ఫ్లోర్ సింగిల్ బెడ్‌రూమ్ అద్దెకు. ✆ 8978040645

COMMERCIAL

గుంటూరు ఏటుకూరు రోడ్, DS నగర్, 16 వలైన్‌లో 11x15 కొలతలు కలిగిన Shop అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9849920533.

JOBS

Wanted Lady Teachers (1) (Full Time / Part Time) to teach II to VII (English), Sal Rs.18000/-, (2) II to V (All Subjects), (3) Study Hours (5.00 to 8.30pm), (4) Office Assistant with good communication skills & Computer knowledge. Sri Satya Sai Ideal School, Chowtra, Guntur-3. ✆ 0863-2241837, 2222114.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు టీం లీడర్స్ 35 సం. పైబడిన వారు కావలెను. మంచి ఆదాయం+ ఇన్సెంటివ్స్. Ph: 7702604647.

Zpity Pvt. Ltd. గుంటూరులో పని చేయుటకు 1) రిసెప్షనిస్ట్ 2) బ్రాండ్ ప్రమోటర్ 3) హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. 9247999454, 9010303088.

గుంటూరు ఆటోనగర్‌లో అకౌంటెంట్ మరియు ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-2లో వర్కు చేయుటకు షోరూమ్ సూపర్‌వైజర్ కావలెను. ✆ 9966399778.

రాజశేఖర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో 1) డ్యూటీ డాక్టర్ 2) ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT) 3) నర్సింగ్ స్టాఫ్ 4. వార్డు బాయ్స్ కావలెను. 9490793946, 8374999059.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.